సంపుటి :02 సంచిక :103 పేజీలు :05

వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

సోమవారం 09, జూన్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 29

గరిష్ఠం : 37

## ఛత్తీస్ గఢ్‌లో పేలిన ఐఈడీ

- మావోయిస్టుల ఘాతుకం
- పోలీస్ వాహనం పేల్చివేత
- బ్లాస్టింగ్ లో అదనపు ఎస్పీ మృతి



02



## మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

05





కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు కొత్త మంత్రులు కొలువుదీరారు. మలి దశ మంత్రివర్గ విస్తరణలో భాగంగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్కుమార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మంత్రి పదవులు దక్కించుకున్నారు. హైదరాబాద్లోని రాజ్భవన్లో ఆదివారం మధ్యాహ్నం 12:19 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి పదవులు దక్కించుకున్న ముగ్గురూ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినవారే కావడం విశేషం. ముగ్గురు కొత్త మంత్రుల్లో అడ్లూరి లక్ష్మణ్కుమార్, గడ్డం వివేక్ ఎస్సీలు కాగా, వాకిటి శ్రీహరిది బీసీ ముదిరాజ్ సామాజికవర్గం. మంత్రివర్గంలో మొత్తం ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా, అధిష్ఠానం కేవలం మూడు బెర్తులను భర్తీ చేసింది. మరో మూడు బెర్తులు ఖాళీగానే ఉన్నాయి. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు మంత్రులతో సీఎం రేవంత్ క్యాబినెట్లో మంత్రుల సంఖ్య 14కు చేరింది.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

02

- ప్రమాణస్వీకారం చేసిన అడ్లూరి, వివేక్, శ్రీహరి
- కీలక మంత్రిత్వశాఖల మార్పులపై ఏఐసీసీ పెద్దలతో భేటీ
- వివేక్ కు కార్మిక, శ్రీహరికి మత్స్య, అడ్లూరికి ఎస్సీ, మైనార్టీశాఖలు కేటాయించే అవకాశం

# మల్లగుల్లాలు

## కొత్తగా ముగ్గురు మంత్రులు

వారికి ఏయేశాఖలు కేటాయించాలనే అంశంపై హస్తినకు సీఎం రేవంత్

మహారాష్ట్ర ప్రభుత్వం, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) అభ్యంతరాల మేరకే కాళేశ్వరం ప్రాజెక్ట్ రీడిజైన్ చేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. కమిషన్ ఆయన్ను సుమారు 45 నిమిషాలు విచారించింది. బరాజ్ స్థలాల మార్పు, తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని కమిషన్ ప్రశ్నించగా.. కేంద్ర సర్వే సంస్థ వ్యాప్కోస్, టెక్నికల్ కమిటీ, హై పవర్ కమిటీ, క్యాబినెట్ సబ్ కమిటీ సూచన మేరకు మార్చాల్సి వచ్చిందని హరీశ్ రావు సమాధానమిచ్చినట్లు తెలుస్తున్నది.

-అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

- మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు..
- అంతకముందు మంత్రులతో భేటీ అయ్యాం..
- పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు వాంగ్మూలం

03

- కాళేశ్వరంపై మహారాష్ట్ర సర్కార్ అనుమానాలు
- సీడబ్ల్యూసీ సూచనల మేరకు లోకేషన్ మార్పులు

## అభ్యంతరాల మేరకే

# ప్రాజెక్టు రీడిజైన్





సిట్ నోటీసులు ఇచ్చినా స్పందన కరువు

పాస్‌పోర్ట్ రద్దు చేయించడంతో దిగి వచ్చిన వైనం..

సుప్రీం కోర్టు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో హైదరాబాద్ కు..

04

## సిట్ విచారణకు

# ప్రభాకర్‌రావు



**ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 నిందితుడు 14 నెలలుగా అమెరికాలోనే..**

ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఏ1 నిందితుడైన ప్రభాకర్‌రావు ఎట్టకేలకు సిట్ విచారణకు హాజరయ్యారు. 14 నెలలుగా అమెరికాలో ఉంటున్న ఆయన తిరిగి హైదరాబాద్‌కు వచ్చారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఐబీ చీఫ్‌గా సేవలందించిన ఆయన్ను సిట్ అధికారులు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 నిందితుడిగా చేర్చారు. నాడు ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్న వంటి కొందరు పోలీస్ అధికారులు జర్నలిస్టులు, న్యాయమూర్తులు, రాజకీయ నేతల ఫోన్ల ట్యాప్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫోన్ ట్యాపింగ్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించింది. ఈ క్రమంలోనే ప్రభాకర్‌రావు విజిటింగ్ వీసాపై అమెరికా వెళ్లారు. విచారణకు హాజరు కావాలని సిట్ అనేక సార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ, ఆయన విచారణకు హాజరు కాలేదు. దీంతో సిట్ అధికారులు ఆయన పాస్‌పోర్ట్‌ను రద్దు చేయించారు. చివరకు సుప్రీం కోర్టు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్ జారీ చేయడంతో ఆయన హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. ఆదివారం రాత్రి 8 గంటలకు ఆయన శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. - అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

## శాంతి భద్రతల పరిరక్షణ ప్రథమ కర్తవ్యం

**దుగ్గొండి ఎస్ఐ రావుల రణధీర్**




అక్షర దర్బార్, దుగ్గొండి : శాంతి భద్రతల పరిరక్షణ తన ప్రథమ కర్తవ్యం అని దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ అన్నారు ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా సోమవారం దుగ్గొండి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎస్ఐ మాట్లాడుతూ రాజకీయాలతీతంగా పనిచేస్తూ నేర రైత మండలంగా తీర్చిదిద్దుటకు తన శాయ శక్తుల కృషి చేస్తానన్నారు.సమాజంలో పోలీసులు భాగమేనని ప్రజల సహకారంతోనే మరింతముందుకె ళ్తామన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులే నన్నారు. తప్పు చేసిన . వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టరీత్యాచర్యలు తప్పవని ఆన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతుల సమస్య పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**పరకాల తహసీల్దార్ విజయలక్ష్మి**




అక్షర దర్బార్, పరకాల : రైతుల సమస్య పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు అని పరకాల తహసీల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు గురువారం పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో తహసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రైతుల నుండి 112 దరఖాస్తులను స్వీక రించారు. కార్యక్రమంలో తాహసీల్దార్ మాట్లాడుతూ రైతులు సరైన పత్రాలతో అర్జీలు పెట్టుకుంటే భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతులందరూ సామర స్యంగా వ్యవహరిస్తూ ఎవరి భూమిని వారు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.





మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి

# మల్లగుల్లాలు

- కొత్తగా ముగ్గురు మంత్రులు
- ప్రమాణస్వీకారం చేసిన అడ్లూరి, వివేక్, శ్రీహరి
- వారికి ఏయేశాఖలు కేటాయించాలనే అంశంపై హస్తినకు సీఎం రేవంత్
- కీలక మంత్రిత్వశాఖల మార్పులపై ఏఐసీసీ పెద్దలతో భేటీ
- వివేక్ కు కార్మిక, శ్రీహరికి మత్స్య, అడ్లూరికి ఎస్సీ, మైనార్టీశాఖలు కేటాయించే అవకాశం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు కొత్త మంత్రులు కొలువుదీరారు. మలి దశ మంత్రివర్గ విస్తరణలో భాగంగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మంత్రి పదవులు దక్కించుకున్నారు. హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో ఆదివారం మధ్యాహ్నం 12:19 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి పదవులు దక్కించు కున్న ముగ్గురూ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారే కావడం విశేషం. ముగ్గురు కొత్త మంత్రుల్లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ ఎస్సీలు కాగా, వాకిటి శ్రీహరిది బీసీ ముదిరాజ్ సామాజికవర్గం. మంత్రివర్గంలో మొత్తం ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా, అధిష్ఠానం కేవలం మూడు బెర్తులను భర్తీ చేసింది. మరో మూడు బెర్తులు ఖాళీగానే ఉన్నాయి. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు మంత్రులతో సీఎం రేవంత్ క్యాబినెట్ లో మంత్రుల సంఖ్య 14కు చేరింది.

**- పోర్ట్ ఫోలియోపై మల్లగుల్లాలు..**

సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఎన్నోరోజులు తర్జనభర్జన పడి మంత్రి వర్గ విస్తరణ పూర్తి చేశారు. ఇప్పుడు మంత్రివర్గంలో శాఖల కేటాయింపు వారికి కొత్త సవాల్ గా మారింది. ఇదే అంశంపై చర్చించేందుకు సీఎం సోమవారం ఢిల్లీకి పయనమయ్యారు. సీఎం ముఖ్యంగా ఆర్థిక, పౌరసర ఫరాల శాఖ మంత్రులు మార్పుపై ఏఐసీసీ పెద్దలతో భేటీ కానున్నట్లు తెలిసింది. మరోవైపు సీఎం వద్ద హోం, మున్సిపల్, విద్యాశాఖతో పాటు పలు శాఖలు ఉన్నాయి. వాటిపైనా సీఎం చర్చించనున్నట్లు తెలుస్తున్నది. అలాగే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కకు హోంశాఖ అప్పగిస్తే ఎలా ఉంటుందనే యోచనలో సీఎం ఉన్నట్లు సమాచారం. మరోవైపు కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్ కు కార్మికశాఖ, అడ్లూరి లక్ష్మణ్ కు ఎస్సీ, మైనార్టీలకు సంబంధించిన శాఖలు, వాకిటి శ్రీహరికి మత్స్యశాఖలు అప్పగిస్తారనే ప్రచారం జరుగుతున్నది.

**- ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు చోటు..**

మ్రంతివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయమనే సూత్రాన్ని పాటించింది. మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. దీంతో ఆయా వర్గాలకు చెందిన వారినే మంత్రివర్గంలోకి చోటుకల్పించింది. బీసీల్లో ముదిరాజ్ సామాజికవర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎస్సీల్లో మాదిగ సామాజిక వర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాల సామాజికవర్గం నుంచి గడ్డం వివేక్ కు మంత్రి పదవులు కట్టబెట్టింది. అలాగే లంబాడ సామాజిక వర్గం నుంచి ఉప సభాపతిగా రామచంద్రనాయక్ ను ఎంచుకున్నది. ప్రస్తుతం ఎస్టీల నుంచి సీతక్క మంత్రిగా వ్యవహరిస్తున్నారు. తొలుత అధిష్ఠానం మంత్రివర్గంలో నలుగురికి అవకాశం కల్పించాలని భావించింది. కానీ, చివరికి ముగ్గురికే పరిమితమైంది. కొద్దిరోజుల కిత్రం ఓసీ సామాజికవర్గం నుంచి సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్లు వినిపించినా, అధిష్ఠానం ప్రస్తుతానికి ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు మాత్రమే అవకాశం ఇచ్చింది.

## ఛత్తీస్ గఢ్‌లో పేలిన ఐఈడీ

- మావోయిస్టుల ఘాతుకం
- పోలీస్ వాహనం పేల్చివేత
- బ్లాస్టింగ్ లో అదనపు ఎస్పీ మృతి



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఛత్తీస్ గడ్ దండకారణ్యంలో మావోయి స్టులు సోమవారం తెల్లవారుజా మున ఘాతుకానికి పాల్పడ్డారు. పోలీస్ వాహనాన్ని టార్గెట్ చేసి ఐఈడీని పేల్చారు. బ్లాస్టింగ్ లో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతిచెందగా, డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీస్ సిబ్బంది గాయాల పాలయ్యారు. తెలిసిన వివరాల ప్రకారం.. ఈనెల 10న మావోయి స్టులు బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో భద్రతా బలగాలు దండ కారణ్యంపై నిఘా పెంచాయి. ఇందులో భాగంగా సుక్మా జిల్లా దోండ్రా ప్రాంతంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో మావోయిస్టులు ఐఈడీ ప్రెజర్ బాంబ్ ను పేల్చారు. బ్లాస్టింగ్ లో అదనపు ఎస్పీ ఆకాశ్ రావ్ గిరిపుంజేతోపాటు డీఎస్పీ, సీఈతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది గాయాలపాలయ్యారు. తోటి సిబ్బంది అదనపు ఎస్పీని స్థానిక వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తుండగా, అక్కడ ఆయన మృతిచెందారు. మిగతా క్షతగాత్రులు ప్రస్తుతం కుంట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**పరకాల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి**



అక్షర దర్బార్, పరకాల : నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పరకాల మండలం నాగారం ఇందిరమ్మ ఇళ్లకు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకం అమలు చేస్తోందని అన్నారు. కార్యక్ర మంలో నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నేరెల్ల రాజు, శ్రీపతి పద్మసదయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మాచవేన రాజు, సీనియర్ నాయకులు బొజ్జం తిరుపతి పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం

**- చిట్యాల సీఐ మల్లేష్**



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: రాజీమార్గమే రాజా మార్గమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గు మల్లేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14-06-2025 నాడు జయశంకర్ భూపాలపల్లి లోని జ్యుడీషి యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీపడే కేసులలో రాజీపడేటట్లు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల సిఐ మల్లేష్ సూచించారు జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది ముద్దాయి ఇరువర్గా లకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇరువర్గాల మధ్య చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించ డమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే కుటుంబ కి చెందిన వారు ఒకే గ్రామంలో,పట్టణంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని సూచించారు.

# స్వకృషి ఉద్యమంలో నూతన కంప్యూటరీకరణ

**సహవికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్**

అక్షర దర్బార్, దుగ్గొండి : స్వకృషి ఉద్యమంలో నూతన కంప్యూటరీకరణతో గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని సహవికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు. సోమవారం దుగ్గొండి మండల కేంద్రంలోని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అధ్యక్షతన సమితి 12వ వార్షిక మహాసభ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. సమితి పరిధిలోని 10 సంఘాలు మొత్తం 4382 మంది సభ్యులు కాగా మొత్తం రూ.10 కోట్ల నిధులు ఉండగా సమితి నిర్వహణ, స్థితిగతులపై చర్చించారు. కాగా, 2024-25 వార్షిక నివేదికను అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్, గణకులు పోలోజు రమణాచారి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సహవికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. 1995 చట్టం ద్వారానే రాజకీయ పార్టీలకతీతంగా సహవికాస సంస్థ సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడీఎఫ్ అభివృద్ధి అధికారి నవీన్, సమితి ఉపాధ్యక్షుడు కందికొండ రవీందర్,సంఘాల అధ్యక్షులు,సమితి పాలక వర్గ సభ్యులు కందుల శ్రీనివాస్ గౌడ్, మోతుకూరి ప్రభాకర్,పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి,బట్టి బక్కయ్య,పొగాకు రమేష్ గౌడ్,వేములపల్లి బాబు,పెండ్యాల మల్లేశం,రాయరాకుల రమేష్,ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.







# అభ్యంతరాల మేరకే ప్రాజెక్టు రీడిజైన్

- కాళేశ్వరంపై మహారాష్ట్ర సర్కార్ అనుమానాలు
- సీడబ్ల్యూసీ సూచనల మేరకు లోకేషన్ మార్పులు
- మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు..
- అంతకముందు మంత్రులతో భేటీ అయ్యాం..
- పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్ రావు వాంగ్మూలం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: మహారాష్ట్ర ప్రభుత్వం, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) అభ్యంతరాల మేరకే కాళేశ్వరం ప్రాజెక్ట్ రీడిజైన్ చేశామని మాజీ మంత్రి హరీశ్రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన హైదరాబాద్లోని బీఆర్కే భవన్లో పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. కమిషన్ ఆయన్ను సుమారు 45 నిమిషాలు విచారించింది. బరాజ్ స్థలాల మార్పు, తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని కమిషన్ ప్రశ్నించగా.. కేంద్ర సర్వే సంస్థ వ్యాప్కోస్, టెక్నికల్ కమిటీ, హై పవర్ కమిటీ, క్యాబినెట్ సబ్ కమిటీ సూచన మేరకు మార్చాల్సి వచ్చిందని హరీశ్ రావు సమాధానమిచ్చినట్లు తెలుస్తున్నది. ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం నీటి వాడకం విషయంలో అనేక అభ్యంతరాలు తెలిపిందని, ఈ నేపథ్యంలోనే తాము రీడిజైన్ చేశామని హరీశ్ రావు తెలిపినట్లు సమాచారం. కాళేశ్వరం కార్పొరేషన్ కేవలం రుణాల కోసమే ఏర్పాటు చేశారా? అని కమిషన్ ప్రశ్నించగా.. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం నిధుల విషయానికి సంబంధించి ఇబ్బందులు ఉండడంతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని, కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గ్యారెంటీ ఇచ్చిందని హరీశ్రావు సమాధానం ఇచ్చారని తెలిసింది. ప్రాజెక్టు జలాలను కేవలం సాగుకే కాకుండా, పరిశ్రమలు, ప్రజల తాగునీటి అవసరాలు కూడా తీర్చాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లామని చెప్పినట్లు తెలుస్తున్నది. కోకోకోలా వంటి పెద్ద కంపెనీ నీటి అవసరాలు తీర్చేందుకు కూడా ప్రణాళికలు రచించామని, కానీ.. కోవిడ్ కారణంగా కొన్ని కంపెనీలు ముందుకు రాలేదని చెప్పినట్లు సమాచారం.

**- లోకేషన్ మార్పులపై వివరణ..**

ప్రాజెక్టుకు సంబంధించిన లోకేషన్ మార్చడానికి గల అంశాలను హరీశ్రావు వివరిస్తూ.. గతంలో కూడా అనేక ప్రాజెక్టుల లోకేషన్లు మార్చిన అంశాలను కమిషన్ ఎదుట ప్రస్తావించినట్లు తెలిసింది. నాగార్జునసాగర్ ఏలేశ్వరం నుంచి నందికొండకు మార్చిన అంశం, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, సమ్మక్క బరాజ్ వంటి అంశాలను కమిషన్ ముందు ప్రస్తావించినట్లు బోగట్టా. ప్రాజెక్టు స్థల మార్పు తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్పు కూడా హై పవర్ కమిటీ సూచన మేరకు నిర్ణయం తీసుకున్నామని చెప్పిన హరీశ్.. అన్ని అంశాలకు సంబంధించి అఫిడవిట్ రూపంలో కమిషన్ కు అందజేసినట్లు తెలిసింది. బరాజ్లో నీటిని నిల్వ చేయాలని ఎవరు సూచించారని కమిషన్ ప్రశ్నించగా.. అది టెక్నికల్ విషయమని, అది ఇంజినీర్లు తీసుకున్న నిర్ణయమంటూ హరీశ్ రావు చెప్పినట్లు తెలిసింది. బారాజ్లో ఎంత నీటిని నిల్వ చేయొచ్చు అంటూ కమీషన్ ప్రశ్నించగా.. 140 టీఎంసీలు నిల్వ చేయొచ్చని హరీశ్ రావు చెప్పారు. సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజినీర్ల సూచనల మేరకే మేడిగడ్డ నిర్మాణం జరిగిందన్న హరీశ్ రావు.. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డ కు మార్చామని స్పష్టం చేశారు. 16 లక్షల ఎకరాల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లివ్వాలంటే.. రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని సీడబ్ల్యూసీ సూచించిందని, ఆ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచామని కమిషన్కు వివరించారని సమాచారం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదని, నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేకసార్లు భేటీ అయ్యారని కమిషన్ కు హరీశ్రావు తెలిపినట్లు విశ్వసనీయమైన సమాచారం.

**- భాషాపరమైన ఇబ్బందులు..**

హరీశ్రావును కమిషన్ సుమారు 45 నిమిషాల పాటు విచారించింది. తొలుత కమిషన్ ఎదుట ప్రమాణం చేసిన హరీశ్రావు తాను తెలుగు మీడియం విద్యార్థినని, తాను ఇంగ్లిష్ అర్థం చేసుకుంటాను కానీ.. సమాధానాలు ఇవ్వలేనని తేల్చి చెప్పారు. దీంతో కమిషన్ హిందీలో చెప్పవచ్చు.. లేదా తెలుగులో చెప్పినా తమకు ట్రాన్స్ లేట్ చేసేవారు ఉన్నారని కమిషన్ చెప్పింది. అలా విచారణ ప్రారంభమైంది. కొన్ని సందర్భాల్లో జడ్జి అడిగిన ప్రశ్నలను హరీశ్ రావు అర్థం చేసుకోలేక పోయారని తెలిసింది. ముఖ్యంగా టెక్నికల్ అంశాలకు సంబంధించి ప్రశ్నించినప్పుడు హరీశ్ రావు కాస్త తడబడినట్లు ప్రచారం జరుగుతుంది.

## 114వ వ్యక్తిగా హరీశ్ విచారణకు హాజరు..

ఇప్పటివరకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ 113 మందిని విచారించగా, మాజీ మంత్రి హరీశ్ రావు 114 వ్యక్తిగా విచారణకు హాజరయ్యారు. ఈ నెల 11న 115వ వ్యక్తిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్ ఎదుటకు విచారణకు హాజరవుతారు. ఇప్పటికే నాటి ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ విచారణకు హాజరయ్యారు. సోమవారం నాటి విచారణకు ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. బుధవారం కేసీఆర్ కూడా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కమిషన్కు ఎవరు? ఏ విధమైన వాంగ్మూలం ఇచ్చారన్న అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. కాళేశ్వరం కుంగుబాటు అంశంపై కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎడీఎస్ఏ) నివేదికలు కాంట్రాక్ట్ సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు చెల్లించినట్లు గుర్తించాయి. కమిషన్ కూడా విచారణను చివరి దశకు తీసుకువచ్చింది. కేసీఆర్ను విచారించిన తర్వాత కమిషన్ తుది నివేదిక సిద్ధం చేస్తుందని సమాచారం.



# మృతురాలి కుటుంబానికి పీసీసీ సభ్యుడి పరామర్శ

అక్షర దర్బార్, నెక్కొండ : మండలంలోని అలంకానిపేట గ్రామానికి చెందిన కోరుకొండ రాజమ్మ అనారోగ్యంతో మృతిచెందగా పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్ నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్ అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ కుమార్ నెక్కొండ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇడంపాక ప్రకాశం మాజీ సర్పంచ్ ఎడ్ల కిష్టయ్య బిసి సెల్ అధ్యక్షులు కోల నరేష్ యూత్ అధ్యక్షులు కొమ్ము దయాకర్ నీలం రవి మంగిశెట్టి రాజేశ్వర్, చీకటి వెంకన్న, ఆకుల సారంగపాణి, సముద్రాల బుచ్చులు, మంగిశెట్టి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.





# టీఎస్ ఆర్టీసీ విహార యాత్రల పోస్టర్ ఆవిష్కరణ

**టీజీఎస్ ఆర్టీసీ విహార యాత్రలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**:పరకాల డిపో మేనేజర్ రవి చందర్**

అక్షర దర్బార్, పరకాల: టీజీఎస్ ఆర్టీసీ పరకాల డిపో ఆధ్వర్యంలో విహార యాత్రల పోస్టర్ ను డిపో మేనేజర్ రవి చందర్ సోమవారం విడుదల చేశారు. 1) అరుణాచలం (డీలక్స్), 2)మల్లూరు, భద్రాచలం, పర్ణశాల, 3)ధర్మపురి, బాసర,4) మల్లూరు, మేడారం, రామప్ప,5) వేముల వాడ, కొండగట్టు, గూడెంగుట్టు యాత్రలకు బస్సులు నడిపిస్తున్నట్టు తెలిపారు. భక్తులకు అనుకూలమైన ప్రదేశాలకు, విహారయాత్రులకు బస్సులు సమకూరుస్తామని డిపో మేనేజర్ తెలిపారు. చార్జీలు, ఇతర వివరాలకు 9666919190, 97054790882 నెంబర్లను సంప్రదించగలరని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ కుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ రాజశ్రీ పాల్గొన్నారు.

# అ'పూర్వ'సమ్మేళనం



అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని మహ్మదాపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ పాత జ్ఞాపకాలు నెమరూ వేసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. నాటి గురువులు గుండా శ్రీనివాస్, ఉమాశంకర్, సాయిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెంచాల సతీష్, నన్న నరేష్, పొన్నం అశోక్, ఇనుముల కిషోర్, రేగుల శివ, ఎలకంటి మహేష్, మోటం మహేందర్, పలకల మధుసూదన్ రెడ్డి ,వంగ ప్రకాష్, గాజు నాగరాజ్ ,ఎద్దు రంజిత్, మురారి మహేందర్ ,రావులకోల రాణి, రంపిస సంగీత, మర్రి స్రవంతి, ఎలకంటి స్వప్న, బరిగల కోమల, చల్ల శ్రీలత, చొప్పరి శ్రీలత, అంబీర్ లతా, పుష్పనీల, యమునా, రాధా, మంజుల తోపాటు స్కూల్ చైర్మన్ చింత సాంబయ్య పాల్గొన్నారు



www.aksharadarbar.com
అక్షర దర్బార్ Voice of the people



# సిట్ విచారణకు ప్రభాకర్ రావు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 నిందితుడు 14 నెలలుగా అమెరికాలోనే..
- సిట్ నోటీసులు ఇచ్చినా స్పందన కరువు
- పాస్ పార్టు రద్దు చేయించడంతో దిగివచ్చిన వైనం..
- సుప్రీం కోర్టు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్ తో హైదరాబాద్ కు..

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఫోన్ట్యాపింగ్ కేసులో ఏ1 నిందితుడైన ప్రభాకర్రావు ఎట్టకేలకు సిట్ విచారణకు హాజరయ్యారు. 14 నెలలుగా అమెరికాలో ఉంటున్న ఆయన తిరిగి హైదరాబాద్కు వచ్చారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఐబీ చీఫ్గా సేవలందించిన ఆయన్ను సిట్ అధికారులు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 నిందితుడిగా చేర్చారు. నాడు ప్రభాకర్రావు కనుసన్నల్లోనే రాధాకిషన్రావు, భుజంగరావు, తిరుపతన్న వంటి కొందరు పోలీస్ అధికారులు జర్నలిస్టులు, న్యాయమూర్తులు, రాజకీయ నేతల ఫోన్ల ట్యాప్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫోన్ ట్యాపింగ్పై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించింది. ఈ క్రమంలోనే ప్రభాకర్రావు విజిటింగ్ వీసాపై అమెరికా వెళ్లారు. విచారణకు హాజరు కావాలని సిట్ అనేకసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ, ఆయన విచారణకు హాజరు కాలేదు. దీంతో సిట్ అధికారులు ఆయన పాస్పోర్ట్ను రద్దు చేయించారు. చివరకు సుప్రీం కోర్టు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్ జారీ చేయడంతో ఆయన హైదరాబాద్కు తిరుగు పయనమయ్యారు. ఆదివారం రాత్రి 8 గంటలకు ఆయన శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు.

**ప్రభాకర్ రావు స్వస్థలం నీరుకుల్ల..**

ప్రభాకర్ రావు స్వస్థలం ప్రస్తుత హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామం. ఖమ్మం, వరంగల్ పోలీస్ కమిషనరేట్లు కాకముందు ఆయన వరంగల్ డీఐజీగా సేవలందించారు.

**కీలక అంశాలు బయటకొచ్చే అవకాశం..**

ఫోన్ట్యాపింగ్ కేసులో ఏ1 నిందితుడైన ప్రభాకర్రావును విచారిస్తే అనేక కీలక అంశాలు బయటకు వచ్చే అవకాశం ఉంటుందని పోలీస్, అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ట్యాపింగ్ చేశారు? జర్నలిస్టులు, రాజకీయ నేతలు, న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ నిజమేనా? ఒకవేళ అదే నిజమైతే ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేశారు? అన్న కోణంలో సిట్ అధికారులు విచారిస్తారని సమాచారం.

## బీఆర్ఎస్ పార్టీకి చిక్కులు

కాళేశ్వరం కుంగుబాటు, నిర్మాణంలో అవకతవకల ఆరోపణలపై ఇప్పటికే నాటి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, నాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు పీసీ ఘోష్ కమీషన్ నుంచి నోటీసులు అందుకు న్నారు. ఈ అంశంలో ఇద్దరూ విచారణకు హాజ రు కావాల్సి ఉన్నది. సోమవారం హరీశ్ రావు మిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. 11న కేసీఆర్ కూడా విచారణకు హాజరు కావాల్సి ఉన్నది. మరోవైపు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ ఫార్ములా కేసులో ఏసీబీ నుంచి నోటీసులు అందుకున్నారు. ఇది ఇలా ఉండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో తాజాగా ఏ1 నిందితుడు ప్రభాకర్రావు సిట్ ఎదుటకు హాజరయ్యారు. వరుస పరిణామా లతో బీఆర్ఎస్ నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని తెలిసింది.

# జోరుగా అక్రమ మొరం దందా..

## సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



అక్షర, దర్బార్ చిట్యాల : చిట్యాల మండల వ్యాప్తంగా అక్రమమొరం దందా జోరుగా కొనసాగుతోందని అడ్డుకోవలసిన అధికారులే అధికార పార్టీ నాయకులకు అండగా ఉంటూ అవినీతికి ఆజ్యం పోస్తున్నారని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపించారు మండలంలోని వెంకటరావుపల్లి సి గ్రామ సమీపంలో గల చెరువులో అక్రమంగా మొరం తోడేస్తున్నారని, కూత వేటు దూరంలోనే రెవెన్యూ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలు ఉన్నా అధికారులు ఎవరూ అటువైటు చూడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అధికార పార్టీ నాయకులకు అధికారులు సహకరిస్తున్నారన్న విషయం బట్టబయలు అయిందని తెలిపారు. వెంటనే కలెక్టర్ స్పందించి అక్రమ మొరం దందాకు అడ్డుకట్ట వేయాలని కోరారు.



# ఘనంగా జమాలే బహర్ దర్గా ఉర్సు ఉత్సవాలు

అక్షర దర్బార్, నర్సంపేట : పట్టణంలోని మల్లంపల్లి రోడ్డు అంబేద్కర్ సెంటర్ వద్ద గల హజ్రత్ సయ్యద్ జమాలే బహార్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉర్సు ఉత్సవాలల్లో భాగంగా జామా మజీద్ నర్సంపేట నుండి సందల్ గంధం ఊరేగింపు సాయంత్రం 7 గంటలకి ప్రారంభించి, నర్సంపేట పురవీధుల గుండా ఊరేగిస్తూ రాత్రి 11:00 గంటలకి దర్గా ప్రాంగణం వద్ద సలాం, ఫాతిహా, దువా, కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దర్గా ప్రాంగణం వద్ద రాత్రి అన్నదాన కార్యక్రమం, బయాన్, ఖవ్వాలి ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో మహమ్మద్ అహ్మద్,ఖలీల్,రషీద్,మజ్జు, రబ్బానీ, వజీర్,యాకూబ్, జలీల్అఖిల్,జాహెద్,తాజ్, సోను, ఇమ్రాన్,పాషా, ముర్షద్, హఫీజ్,రియాజ్, ఖాదర్, బుడెన్, అన్వర్, సలీం, గౌస్ తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనం ధ్వంసం

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన మాజీ వైస్ ఎంపీపీ

అక్షర దర్బార్,శాయంపేట : పల్లె ప్రకృతి వనం ధ్వంసంపై మాజీ వైస్ ఎంపీపీ లతా లక్ష్మారెడ్డి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాన్ని నరికి వేసి కొందరు కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన పూర్తి చేశారు. చర్యలు తీసుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ లతా- లక్ష్మారెడ్డి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జాలిగాపు అశోక్, ఎండి మగ్దున్ పాషా, పోతు రమేష్, పెరుమాండ్ల కుమారస్వామి, సప్పిడి పోషాలు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ట్రాక్టర్ బావిలోకి..

- యువ రైతు దుర్మరణం
- రేపాక గ్రామంలో విషాదం



అక్షరదర్బార్, రేగొండ: భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రేపాక గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బావిలో పడిన ఘటనలో ఓ యువ రైతు దుర్మరణం చెందాడు. రేపాక గ్రామంలోని బోయిని తిరుపతి రాజు (30) సోమవారం ఉదయం తన వ్యవసాయ భూమి దున్నేందుకు ట్రాక్టర్ రోటవేటర్ తో బయలుదేరాడు. ప్రమాదవశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ రోటవేటర్ సహా వ్యవసాయ బావిలో పడిపోయాడు. ఈ దుర్ఘటనలో రైతు తిరుపతి రాజు అక్కడికక్కడే బావిలో మృతి చెందాడు. తిరుపతి రాజు మృతదేహాన్ని స్థానికుల సహాయంతో పోలీసులు బావిలో నుంచి వెలికి తీశారు. యువరైతు తిరుపతి రాజు ట్రాక్టర్ తో సహా వ్యవసాయ బావిలో పడి మరణించడం స్థానికులను కలిచివేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేగొండ ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.



# మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు

**- ఏఎస్పీ శివం ఉపాధ్యాయ**

అక్షరదర్బార్, వెంకటాపురం(నూగూరు): మావోయిస్టులకు ఎవరు సహకరించ వద్దని, సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. మండలంలోని బోదాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల సీతారామపురం గ్రామంలో ఏఎస్పీ శివ ఉపాధ్యాయ సోమవారం కార్డన్ అండ్ సెర్చ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  అపరిత, అనుమానిత వ్యక్తులు ఎవరైనా గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అనంతరం  గ్రామస్తులకు దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావు, సివిల్  పోలీస్ సిబ్బంది, అలుబాక సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

- లబ్ధిదారులు త్వరగా నిర్మాణం పూర్తి చేయాలి
- ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల సొంతింటి కల సాకారం
- వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



అక్షరదర్బార్, హనుమకొండ: అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇల్లును ప్రభుత్వం మంజూరు చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.22వేల 500కోట్లతో 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని ఆయన తెలిపారు. హన్మకొండ అంబేద్కర్ భవన్ లో సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గంలోని 1, 2, 3, 43, 44, 45, 46, 55, 56, 64, 65, 66 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు  సుమారు 750 మందికి మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు   మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో రూ.175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి రూ.5లక్షల చొప్పున 4 విడతల్లో నేరుగా లబ్ధిదారు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాల్లో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.   అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. మీకు ఏ సమస్య ఉన్నా నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేస్తే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన  పేద వాళ్ళకి ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ఎంతోమంది లబ్ధిదారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.   కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్, డీఈ సిద్ధార్థ నాయక్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్ ఆపాలి

- విప్లవకారులతో కేంద్రం చర్చలు జరపాలి
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

అక్షరదర్బార్, హనుమకొండ: మధ్య భారతదేశంలో ఆదివాసులపై జరుగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ, శాంతి చర్చలకు సుముఖంగా ఉన్న మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలను జరపాలని కాకతీయ యూనివర్సిటీలో సోమవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 'శాంతి చర్చలు - విద్యార్థుల బాధ్యత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయిన భారతదేశం శాంతిని కోరుకునే దేశం అని, మావోయిస్టులు చర్చలకు సానుకూలంగా ఉన్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం సరికాదని, శాంతి చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి ముందుగా కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలని, ఆపరేషన్ కగార్ లో చనిపోయేవాళ్లు ఈ దేశ పౌరులు, ఆదివాసులేనని, ఏ సమస్య అయినా శాంతితో, చర్చలతోనే ముగుస్తుందని అన్నారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ చందర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను చంపడానికి వెళ్తున్న పోలీసులు, పారా మిలటరీ బలగాలు ఏకపక్షంగా కాల్పులు జరుపుతూ కనీసం విప్లవ కారుల శవాలను కూడా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకుండ, అమరుల కుటుంబ సభ్యుల పట్ల బీజేపీ ప్రభుత్వం కర్కషంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. వీసీకే పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని, మధ్య భారతదేశంలో ఉన్న ఈ దేశ మూల వాసులపై కేంద్ర ప్రభుత్వ పార మిలటరీ బలగాల తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.  భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమే అన్నారు. సిపిఐ(యంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ వల్ల ఆదివాసుల హక్కులు ప్రమాదంలో పడ్డాయని, ప్రజల జీవించే హక్కుపైన కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి కుమారస్వామి, పీస్ కమిటీ రాష్ట్ర నాయకులు సాధిక్ అలీ, అభ్యుదయ రచయితల సంఘం నాయకులు శంకర్ నారాయణ మార్క, సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర కన్వీనర్ చార్వక, పీడీఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేశ్,  టీఎస్ డుఎస్ ఏ రాష్ట్ర కన్వీనర్ క్రాంతికుమార్, బీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు శివ, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జున్ను రాజు, తెలంగాణ స్టూడెంట్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, ఏఐడీఎస్ఓ కేయు అధ్యక్షుడు మధు, ప్రోగ్రెసీవ్ స్టూడెంట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సనత్ జై సూర్య, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, బీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, యువ రచయితల సంఘం నాయకులు హథిరాంతో పాటు పలు సంఘాల నాయకులు, ప్రజాస్వామ్యకవాదులు మేధావులు, విద్యార్థి సంఘ నాయకులు, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరం

అక్షరదర్బార్, హనుమకొండ: కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి ఎండీ ముస్తాక్ నేహాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యుడు, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ రావు హాజరై రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రక్తదానం ఒక మహత్తరమైన సేవ, ఇది ఆపదలో ఉన్నవారికి పునర్జన్మతో సమానమని పేర్కొన్నారు.  కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి బైరబోయిన రమేష్ యాదవ్, పవన్ సాయి, శివ పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు

**- ఎమ్మెల్యే జీఎస్సార్**



అక్షర దర్బార్, చిట్యాల : ఉండడానికి ఇల్లు లేక దుర్భర జీవితాలు గడుపుతున్న నిరుపేదలందరికీ పక్కా ఇంటిని నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. సోమవారం చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. చిట్యాల మండల కేంద్రంతో పాటు ఒడితల, పాశిగడ్డ తండా, గోపాలపురం, కొత్తపేట, బావుసింగ్ పల్లి, జడలపేట, వరికోల్ పల్లి, నైన్ పాక, అందుకుతండా, గిద్దెముత్తారం, కాల్వపల్లి, నవాబుపేట, తిరుమలాపూర్, జూకల్, చల్లగరిగ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.  ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.  పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అర్థంలేని విమర్శలకు పాల్పడుతోందని మండిపడ్డారు.  అభివృద్ధికి అడ్డుతగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. కొత్తపేట, నైన్ పాక గ్రామాల్లో బడిబాట పోస్టర్ ను ఆవిష్కరించారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA  RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915